కర్నూలు | నంద్యాల
వార్త
25 సెప్టెంబర్ 2025 గురువారం పేజీలు 4

# పరిశ్రమలకు త్వరగా అనుమతులు ఇవ్వండి :జిల్లా కలెక్టర్



**కర్నూలు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఆయా శాఖలు నిర్దేశించిన గడువులోపే అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరిగిన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి ద్వారా తలసరి ఆదాయం, జిడిపి పెరుగుతాయని, రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ముందుండాలని ముఖ్యమంత్రి ఉద్దేశమని పేర్కొన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులకు గడువు లోపు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. ప్రస్తుతం పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో 19, లీగల్ మెట్రాలజీలో 57 సహా పలు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు నీటి సరఫరా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. లీగల్ మెట్రాలజీ శాఖ 15 రోజుల్లో అన్ని బరువు యంత్రాల తనిఖీలు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే పరిశ్రమల ప్రోత్సాహకంగా 5 క్లెయిమ్‌లకు రూ. 35.92 లక్షల ఆమోదం లభించిందని తెలిపారు. సమావేశంలో పరిశ్రమల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్, నాబార్డ్ ప్రతినిధులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల్లో ప్రమాదాల నివారణకు చర్యలు

## - జిల్లా కలెక్టర్

**కర్నూలు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**



రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ బ్లాక్‌స్పాట్స్ వద్ద బ్యారికేడ్లు, రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్లను ఆదేశించారు. డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల జరిగే ప్రమాదాలు నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్టీసీ, రవాణా శాఖలకు సూచించారు. ఎల్లమ్మ దేవాలయం వద్ద అప్రోచ్ రోడ్డు పనులు నెలరోజుల్లో పూర్తిచేయాలని, ఔటర్ రింగ్ రోడ్ ప్రతిపాదనలను అక్టోబర్ 10లోపు జనరల్ బాడీ సమావేశంలో ఆమోదం కోసం పంపాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ రాత్రి వేళ ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి రోడ్లపై రోడ్ స్టడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. నగరంలో సీసీ కెమెరాల నిర్వహణతో పాటు మరో 135 కెమెరాలు ఇన్‌స్టాల్ చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిటిసి శాంతకుమారి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్లు, పంచాయతీ రాజ్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో మూడవరోజు.. దసరా మహోత్సవాలు

## : చంద్రఘంట అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన భ్రమరాంబికాదేవి




**శ్రీశైలం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** శ్రీశైలంలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి మూడోరోజులో భాగంగా నేడు చంద్రఘంట అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు అమ్మవారి ఆలయ ప్రాంగణం బయట ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై చంద్రఘంట అలంకారంలో ఉన్న అమ్మవారికి పలురకాల పూలతో అలంకరించి బిల్వాదళాలతో శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రాలతో మంగళవాయిద్యాల నడుమ సుగంధ ద్రవ్యాలతో ధూపదీప నైవేద్యాలతో పూజించి మంగళ హారతులిచ్చారు శ్రీభ్రమరాంబి కాదేవి చంద్రఘంట అలంకారంలో అలానే శ్రీమల్లికార్జునస్వామి అమ్మవారు రావణవహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు చేసి కర్పూర హారతులిచ్చరు. వైభవంగా గ్రామోత్సవానికి బయలు దేరగా ఉత్సవమూర్తుల సంప్రదాయ నృత్యం నాట్యల నడుమ శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవంగా విహారించగా గ్రామోత్సవంగా కదలివస్తున్న శ్రీస్వామి అమ్మవారిని భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు ఉత్సవ కార్యక్ర మంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతులు, అధికారుల, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# చంద్రఘంట అలంకారంలో..

## శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారు

### : దర్శనమిస్తున్న చౌడేశ్వరీ అమ్మవారు



**బనగానపల్లె, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః** బనగానపల్లె మండలం నందరంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి ఆలయం నందు దేవిశరన్నవరాత్రుల్లో భాగంగా మూడవ రోజు సందర ్భంగా అమ్మవారిని ప్రాతకాలం నుండే మేలుకొల్పుచేసి అభిషేక నితా ్యర్చణ విశేషపూజ కృతువులు చండీపారయణ నిర్వహించారు. అష్టఐశ్వర మహామంగళ నీరాజనం తీర ్థప్రసాదనియోగం చేయడం జరిగింది. అనంతరం యాగశాల నందు ఆలయ అర్చక వేదపండితులు చండీపారాయణం, వేదపారా యణం, హవాయితా పూజలు చేయడం జరిగింది. మూడవ రోజు అమ్మవారు చంద్రఘంట అలంకరణ లో చంద్రుని లాంటి చల్లని దీవెనలు భక్తులకు అనుగ్రహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ శ్రీనివాసరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డిలు పర్యవేక్షించారు.

# పిజిఆర్ఎస్ ఫిర్యాదులపై సంతృప్తి స్థాయి పెరగాలి - జిల్లా కలెక్టర్

**కర్నూలు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** పిజిఆర్ఎస్ ఫిర్యాదులపై ప్రజలకు మరింత సంతృప్తి కలిగేలా అధికారుల పనితీరు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ హాల్లో పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీల పరిష్కారంలో పారదర్శకతతో పాటు మర్యాదపూర్వక వైఖరి అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు ఎండార్స్మెంట్ ఇచ్చేటప్పుడు అర్థమయ్యే విధంగా వివరించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అలా చేస్తే కేసులు తిరిగి రీ ఓపెన్ కాకుండా ఉంటాయని అన్నారు. రెవెన్యూ, సర్వే విభాగాలపై ప్రజల్లో అసంతృప్తి ఎక్కువగా ఉందని కలెక్టర్ గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓలు, తహసిల్దార్లు ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో స్పష్టమైన పురోగతి కనబరచాలని ఆదేశించారు. ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో మెరుగుదల లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి, తగిన సమాధానం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్మశాన వాటికల భూ సేకరణ, క్రాప్ బుకింగ్ పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, సంబంధిత నివేదికలను సమయానికి పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఎరువులను పారదర్శకంగా సరఫరా చేయాలి..

## - జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా

**నంద్యాల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి :**



జిల్లాలో ప్యాక్స్ ద్వారా రైతులకు రసానియక ఎరువులను నేరుగా సరఫరా చేస్తామని లిఖితపూర్వక హామీ ఇచ్చిన ప్యాక్స్‌లకే అనుమతులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎరువుల సరఫరా, ఈ పంటర రికార్డింగ్,రైతుల రిజిస్ట్రేషన్,కౌలు రైతులకు సిసిఆర్సి కార్డుల జారీ, ప్రాజెక్టులకు భూముల కేటాయింపు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.జాయింటు కలెక్టర్‌సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, తదితర అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యూరియా ఎరువుల పంపిణీ సక్రమంగా జరుగకపోవడంతో పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తున్న నేపథ్యంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లకు తగిన శిక్షణ ఇచ్చి రైతులకు సరైన రీతిలో ఎరువులు పారదర్శకంగా అందేలాచర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 8లక్షల 33వేల ల్యాండ్‌పార్సల్స్‌లో 2,90,000 పార్సల్స్(33శాతం) మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. ఖరీఫ్ సీజనలో మొత్తం 5లక్షల 41వేల ఎకరాల్లో పంటలు సాగుచేయగా ఇప్పటివరకు 3లక్షల86వేల ఎకరాలు (71శాతం) మాత్రమే నమోదు చేశారన్నారు. ఈనెలాఖరులోపు ఖరీఫ్ పంటల బుకింగ్ పూర్తి చేయాలని అన్నిమండలాల వ్యవసాయ సిబ్బందికి కలెక్టర్ స్పష్టం చేశారు.ఇప్పటికే నమోదుచేసిన పంటల రికార్డుదలను వెంటనే వ్యవసాయఅధికారులు పరిశీలించి ధృవీకరించవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ పంట సూపర్ చెక్ రికార్డులను కూడ అధికారులు ఆలస్యం చేయకుండ త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. చాగలమర్రి, బనగానపల్లె, రుద్రవరం, గడివేఉల మండలాల్లో అధికమొత్తంలో పెండింగ్‌లో ఉన్న నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ విషయంలో ఇంకా 4,500 మంది రైతులు నమోదు కావాల్సి ఉందని, ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవాకేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయ విధానంపై డోన్. నందికొట్కూరు,ఆత్మకూరు, డివిజన్లలో కూడ తక్షణమే పూర్తిచేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 30వేల మంది కౌలురైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరులో ఇప్పటివరకు 15,593 మందికి పంపిణీ పూర్తయిందని, మిగిలిన కార్డులను తక్షణమే రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టులలకు భూముల కేటాయంపును అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతినపూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# బాలత్రిపుర సుందరి అలంకరణలో శ్రీమహాలక్ష్మీ అమ్మవారు



**బేతంచెర్ల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః** దసరా నవరాత్రుల ఉత్సవాలో ్ల భాగంగా ప్రముఖ వైష్ణవి పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో మూడవ రోజు శ్రీమహాలక్ష్మీ అమ్మవారు బాలత్రిపుర సుందరి అలంకరణలో బుధవారం భక్తులకు దర్శనమిచ్చారు. దేవాదాయశాఖ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు అర్చకులు వేదపండితులు తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపంలో శ్రీమహాలక్ష్మీ అమ్మవారు బాలత్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.



అలాగే వెంకటేశ్వరస్వామి ఆలయంలోను వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శ్రీమహిషాసురమర్ద్ధని ఆలయంతో పాటు పలు ఆలయాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసి దుర్గా మండపాల్లో అయా కమిటీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు విరివిగా దర్శించుకున్నారు.

# జీడీపీ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

## - 4వ గేటు నుంచి 500 క్యూసెక్కుల నీరు విడుదల
## - ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో 400క్యూసెక్కులు
## - ఎల్లెల్సీ నుంచి జీడీపీకి 90క్యూసెక్కుల నీరు విడుదల

**గోనెగండ్ల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** గాజులదిన్నె ప్రాజెక్టు 4వ గేటు నుంచి బుధవారం 500 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుంది.గత నాలుగురోజుల నుండి నీటి విడుదల చేస్తున్నారు.అయితే గత నాలుగైదు రోజులుగా ఎడతెరపలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గాజులదిన్నె ప్రాజెక్టుకు గత నాలుగు రోజుల నుంచి వరద నీరు వచ్చి చేరుతుంది.బుధవారం ఉదయం ప్రాజెక్టుకు 400 క్యూసెక్కుల వరద నీరు,ఎల్లెల్సీ నుంచి 90 కూఃయసెక్కుల నీరు చేరుతుండటంతో 500 క్యూసెక్కుల నీటిని హంద్రీకి విడుదల చేస్తున్నట్లు జీడీపీ ఏఈ మహమ్మద ఆలీ తెలిపారు.ప్రాజెక్టు ప్రస్తుతం 4 టీఎంసీల వరద నీరు చేరింది.ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 4.5టీఎంసీల నీటి మట్టాన్ని బట్టి ఉన్నాతిధికారుల ఆదేశాల మేరకు నీటి విడుదల చేస్తున్నాట్లు ఏఈ మహమ్మద్ ఆలీ తెలిపారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలైన మద్దికేర, దేవనకొండ, పత్తికొండ, ఆస్పరి, తుగ్గలి, ప్రాంతాలలో వర్షాలు కురియడంతో వరద నీరు వచ్చి జీడీపీలోకి చేరుతు



# ఇంటి కన్నం దొంగలు అరెస్ట్

## : ఇద్దరు నిందితులు అరెస్ట్ : 5 తులాల బంగారం రికవరీ

**కర్నూలు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**



కర్నూలు నాలుగో పట్టణ పోలీసు పరిధిలో జరిగిన ఇంటికన్నం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి 5 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే, 2025 ఫిబ్రవరి 19న కల్లూరు తెలుగు వీధిలోని డ్రైవర్ గురుస్వామి నివాసంలో చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు 11 తులాల బంగారం, రూ.15,000 నగదు దోచుకెళ్లారు. ఈ కేసు 4వ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదు అయింది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ।శిలీ ఆదేశాల మేరకు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందం ఏర్పడి విచారణ చేపట్టింది. సాంకేతిక ఆధారాలు, నిఘా ఆధారంగా గుడివాడకు చెందిన ముద్దాని జగదీశ్, అతనికి తోడ్పడిన ఏపీ ఎస్పీ కానిస్టేబుల్ ఎద్దుల కృపానందం పై అనుమానాలు పెంచి, సమాచారం మేరకు నిన్న కర్నూలులోని మిస్టర్ ఇడ్లీ హోటల్ వద్ద వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులుగా నిర్ధారించి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 5 తులాల బంగారం, నేరానికి వినియోగించిన పల్సర్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# శరన్నవ రాత్రుల ఉత్సవాలకు.. పోటెత్తిన భక్తులు

**కోడుమూరు,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త ః** కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలల్లో వెలసిన అమ్మవారి సన్నిధిలల్లో దసరా పండుగ ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. తొమ్మిదిరోజుల పాటు జరుగుతున్న దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాలకు అమ్మవార్ల దర్శనాలకు భక్తులు పోటెత్తుతున్నారు. మూడవ రోజైన బుధవారం అమ్మవారు భక్తులకు అన్నపూర్ణమ్మగా భక్తులకు దర్శనిమిచ్చారు. అదే విధంగా కోడుమూరు పట్టణంలో ఆయా దేవాలయాల సన్నిధిలల్లో వెలసిన అమ్మవార్ల ఆలయాలల్లో దసర పండుగ ఉత్సవాలు భక్తుల తాకిడితో కోలాహలంగా సాగుతున్నాయి. స్థానిక శ్రీ వల్లెలాంబ దేవి ఆలయంలో దసర పండుగ ఉత్సవాలకు భక్తులు తాకిడికి ఆలయ ప్రాంగణం కళకళ్లాడుతున్నాయి. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలను పలువురి దాతల సహాయ సహకారాలతో సాగే ఉత్సవాలను చూపరులను ఎంతో ఆకర్షితున్నాయి.నేడు జరిగిన అన్నపూర్త అమ్మవారి ఉత్సవాల కార్యక్రమాలు కోడుమూరు మండలం క్రిష్ణాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి,గోనెగండ్ల మండలం వెముగోడు గ్రామానికి చెందిన అశోక్ ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం జరిగిన అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాలు మేళతాళాలతో ఎంతో అలరించాయి. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు భారీగా తరలొచ్చారు. అనంతరం సాగిన అన్నదాన వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి, బి.రమేష్ నాయుడు, పూలవాసు, సాలన్న, శ్రీను పాల్గొన్నారు.



దశదిన కర్మ



మంచి తనానికి మారు పేరుగా నిలిచి, అనుక్షణం కుటుంబ శ్రేయస్సు కోసం పాటు పడిన మీరు మా నుండి దూరమైన మీ మధురస్మృతులు సదా మా మదిలో పదిలం. దైవసన్నిధి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ...

కీ॥శే॥ బండి భాగ్యమ్మ
భర్త :(కీ॥శే॥ బండి రంగయ్య)
మరణం : 15-9-2025

కూతుళ్ళు - అల్లుళ్ళు
మనుమలు -మనుమరాళ్ళు

కుమారులు :
బండి జయరాజు
మాజీ ఇంచార్జి టిడిపి, నందికొట్కూరు నియోజకవర్గం.
మాజీ డైరెక్టర్, నందికొట్కూరు మార్కెట్ యార్డు.
బండి శ్రీనివాసులు
District Registrar, Ananthapur District

కోడళ్లు :
బండి రమణమ్మ
మాజీ ధర్మకర్త, శ్రీశైలం దేవస్థానం.
మాజీ సర్పంచ్, నెహ్రూనగర్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి.
బండి శ్రీలత

దశదిన కర్మ : 25-9-2025 గురువారం, సాయంత్రం 7 గంటలకు నంద్యాల జిల్లా, పగిడ్యాల మండలం, నెహ్రూనగర్ మా స్వగృహం నందు దశదిన కర్మ జరుగును.
సెల్ : 9885620569

# తల్లిఆరోగ్యంగావుంటే కుటుంబము ఆరోగ్యంగావుంటుంది - డిఐఓ డాక్టర్ సుదర్శన్‌బాబు



**పగిడ్యాల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** తల్లిఆరోగ్యంగా వుంటే కుటుంబము ఆరోగ్యంగా వుంటుందనీ జిల్లా వ్యాధి నిరోధకటీకాల పర్యేవేక్షణ అధికారి డాక్టర్ సుదర్శన్‌బాబు అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ సెప్టెంబరు 17నుండి అక్టోబరు 2వరకు ఎన్‌సిడి 4.0ఆర్యోగశిబిరములో భాగంగా క్యాంపు నిర్వహించారు. డిఐఓ డాక్టర్ సుదర సన్‌బాబు ఏర్పాటు చేసిన కార్యక్రమాలను పరిశీలించారు. ఆదేవిధంగా ఆసుపత్రిలో పరీక్షగది, డాటా ఎంట్రీ గదిని తనిఖీ చేశారు. క్యాంపును ఉద్దేశించి డిఐఓ మాట్లాడుతూ సెప్టెంబరు 17వతేదీ నుండి అక్టోబరు 2వతేదీవరకు ప్రధాన మంత్రి మోడీ బర్త్ డే నుండి గాంధీ జయంతి వరకు క్యాంపును నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి తల్లి గర్భవతి బాలెంతలు 13 నుండి 19యేళ్ల యుక్త వయసు వున్న మహిళలందరు ఆరోగ్యంగా వుంటే ఆరోగ్య వంతమైన సమాజం వుంటుందన్నారు. తలి ఆరోగ్యంగావుంటే కుటుంబము ఆరోగ్యంగా వుంటుందనీ, పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా వుంటారన్నారు. ఈ కార్యక్రమము విజయవంతం చేయడానికి మహిళాశిశుసంక్షేమశాఖ, అంగన్వాడీ, సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, సమిష్టి కృషి చేయవలసివుందన్నారు. గర్భిణీ స్త్రీలకు హెచ్‌పి పరీక్షలు, స్కానింగ్‌లు, బాలింతలకు తీసుకో వలసిన జాగ్రత్తలు గురించి సిబ్బంది తెలుపా లన్నారు. 10 నుండి 49యేళ్ల వయసు మహిళ లందరికీ హెచ్‌పి పరీక్షలు చేయించి రక్తహీనతను



గుర్తించాలన్నారు. ఎన్‌సిడి ప్రోగ్రాం కింద బిపి, సుగర్, అధిక బరువు క్యాన్సర్ స్క్రీన్నింగ్ పరీక్షలు ఫ్రీగా చేయడం గుర్తించి క్యాన్సర్ గానీ అనుమానం వుంటే నంద్యాల ప్రభుత్వవైద్యశాలకు రెఫర్‌చేయ గలిగితే అక్కడ నివారణ చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతినెల పిఎంఎస్ ప్రోగ్రాం జరుగుతుందనీ, ప్రజలు సద్వినియోగం చేసుకోవా లనీ జిల్లా వ్యాధినిరోధక టీకాల పర్యవక్షణ అధికారి డాక్టర్ సి.సుదర్శన్‌బాబు కోరారు. ఆదేవిధంగా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలమేరకు అవగాహన కరపత్రాలు హ్యాండ్స్ సంస్థ సిబ్బంది చంద్రలీల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాల శేషన్న, డిప్యూటీ ఎంపిడిఓ అబుల్ రహీం, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ రాజు, డాక్టర్ దివ్య, డాక్టర్ క్రిష్ణమూర్తి, టబాకో కంట్రోల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ చిన్న వీరన్న, ఎంపిహెచ్ఈఓ జగదీశ్వరప్ప, సిహెచ్ఓ రామగురప్ప, పిహెచ్ఎన్, మల్లేశ్వరి, సూపర్‌వైజర్ శివగౌరీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ, పంచాయతీ కార్యదర్శి వీరన్నయాదవ్, ఆరోగ్యసిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## సర్వేయరును పరామర్శించిన తహశీల్దారు దోని ఆల్‌ఫ్రెడ్

**రుద్రవరం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :**



నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చిక్సిత పొందుతున్న రుద్రవరం మండల పేరూరు సర్వేయర్ సరస్వతి బాయిని రుద్రవరం తహశీల్దారు దోనిఆల్‌ఫ్రెడ్ బుధవారం పరామర్శించారు. తహశీల్దారు మాట్లాడుతూ సరస్వతి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ఆమె పరామర్శించి మాట్లాడానన్నారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్యపరిస్థితిపై విచారించగా ఆరోగ్యంగా ఉన్నారని తెలియజేశారన్నారు. సరస్వతికి ఆమె భర్తకు ధైర్యంగా ఉండమని సూచించామని, వారికి ఏ అవసరం ఉన్నా సాయం చేయుటకు సిద్దంగా ఉన్నామని, అధైర్యపడవద్దని సూచించామని తహశీల్దారు తెలిపారు. ఆయన వెంట మండల సర్వేయర్ నాగరాజు, ఆర్ఐ, సిబ్బంది ఉన్నారు.

## మాల మారెన్న మృతికి కారణమైన విద్యుత్‌శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**– మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది**

**ఆలూరు, సెప్టెంబరు24, ప్రభాతవార్త;**



మాల మారెన్న మృతికి కారణమైన విద్యుత్‌శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన హొళగుందలోని గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హొళగుంద మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఈనెల 22వ తేదీన విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మరణించిన మాల మారెన్న కుటుంబాన్ని రోడ్డుపాలు చేసిన విద్యుత్ సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. అలాగే మారెన్న మృతదేహానికి అంత్యక్రియలు చేసి వస్తుండగా ఎస్సీ కాలనీలో ఉన్న మెయిన్ లైన్ వైర్ కిందపడి ఉండగా, అక్కడే ఉన్న పోలీస్ అధికారులను అప్రమత్తం చేసి ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేసి ఏ ఒక్క ప్రాణ నష్టం కాపాడినట్లు చెప్పారు. ఇలాంటి సంఘటన జిల్లాలోని చాలా చోట్ల జరుగుతున్నాయని, దీంతో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మారెన్న కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. విద్యుత్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కర్నూలు ఎస్ఈ ఆఫీసు ముందు ఈనెల 26న ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. మాల మహానాడు యువజన సంఘం జిల్లా కన్వీనర్ భరత్, పెద్దహ్యాట వీరభద్ర, లింగంపల్లి మల్లికార్జున, ప్రకాష్ పాల్గొన్నారు.

## గిరిజనుల ఐక్యతతోనే సమానత్వ సాధన

**– ఈనెల 28న ఒంగోలులో గిరిజన ప్రజాచైతన్యయాత్ర – రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్**



**నంద్యాల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** గిరిజనుల ఐక్యతతోనే సమానత్వంసాధ్యమవుతుందని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్ పిలుపు నిచ్చారు. బుధవారం నంద్యాలలోని జిపిఎస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూఈనెల 28న ఒంగోలులో నిర్వహించే గిరిజన ప్రజాచైతన్యయాత్రను విజయవంతం చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ చైతన్యయాత్రకు మాజీ ఎస్‌టి కమీషన్ సభ్యులు వడిత్యాశంకర్‌నాయక్, ప్రముఖులు, మేధావులు, గిరిజనసంఘనేతలు హాజరవుతున్నారన్నారు. ఈనెల28న ఒంగోలు జిల్లాలో గిరిజనభవన్ నందు అన్ని గిరిజనసంఘాల నాయకులతో జిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.ఒంగోలు జిపిఎస్ జిల్లా అధ్యక్షులు సైదనాయక్ ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రతి ఒక్క గిరిజనసంఘ నాయకులు, మేధావులు, టీచర్లు, కర్షకులు, ఉద్యమకారులు పాల్గొని చైతన్యయాత్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ఎంతో మంది మేధావులు, గిరిజనసంఘ నేతలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ యాత్ర మూడు జిల్లాలు పూర్తిచేసుకుని నాలుగో జిల్లాలో రౌండ్ టేబుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. గడిచిన గిరిజన బ్రతుకులు ఏమాత్రం మారలేదని, మన దేశ సంస్కృతిని నాగరికతను నేటికి కాపాడుకునేందుకు మన జాతి పెంపొందించేందుకు అందరం ఏకమై సంఘటితం కావడానికి మేధావులతో అభిప్రాయసేకరణ భవిష్యత్ కార్యాచరణ కొరకై ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పార్టీతో సంబంధం లేకుండ, సంఘాలకు అతీతంగా అందరు పాల్గొని గిరిజన హక్కులను కాపాడుకుని భవిష్యత్తు తరానికి భావితరాలకు ఉపయోగపడేలా ఉద్యమించాలని రాజునాయక్ కోరుతున్నారు.

## దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే.. కఠినచర్యలు తప్పవు-ఎంఇఓ-I ఇందిర

**వెల్దుర్తి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**



ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో దసరా సెలవుల సందర్భంగా ఎవరైనా తరగతులు, ప్రైవేట్ క్లాసులు నిర్వహిస్తే వారిపై కఠినచర్యలు తప్పవని ఎంఇఓ-1 ఇందిర హెచ్చరించారు. బుధవారం ఆమె మాట్లాడుతూ కర్నూలు జిల్లాకలెక్టర్ ఏ.సిరి,జిల్లా విద్యాశాఖాధికారి శ్యామూల్‌పాల్ ఆదేశాలమేరకు సెప్టె ంబర్ 22 నుంచి అక్టోబర్2వ తేది వరకు దాదాపు 11 రోజులు దసరా సెలవులు విద్యార్థులకు ప్రకటించడమైందన్నారు. దసరాసెలవుల్లో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్,ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు,టీచర్లకు శిక్షణ లాంటి కార్యక్రమాలు చేపట్టారాదన్నారు.అలా ఏ పాఠశాల అయినా ఈ నియమ నిబంధనలు పాటించని పక్షంలో ఆయా పాఠశాలల గుర్తింపును రద్దు చేస్తామన్నారు. దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నట్లు సమాచారం వచ్చిన జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

## బలవంతపు భూసేకరణను నిలుపుదల చేయాలి


**ఆలూరు రూరల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :**



ఆలూరు మండలం మనేకుర్తి గ్రామం నందు పవర్‌గ్రిడ్ ఏర్పాటుచేయుటకు గ్రామరైతులు సాగుచేసుకుంటున్న భూముల బలవంతపు భూసేకరణ నిలుపుదల చేయలని ఎపి రైతుసంఘం నాయకులు కోరారు. వారు బుధవారం మాట్లాడుతూ జీవనాధారమైన గ్రామ రైతుల భూములు 192 ఎకరాలను భూమిని స్వాధీనం చేసుకోవడం బాధాకరమన్నారు. భూమి ఉండటంతో గ్రామంలోని రైతులు భూమిని సాగుచేసుకుని పలువురికి కూలీ పని కల్పిస్తున్నారన్నారు. భూమి కోల్పోతే గ్రామంలో ఉండేందుకు అవకాశం లేకుండ పోతుందన్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా బలవంతపు భూసేకరణ నిలుపుదల చేఏయాలని కోరారు. గ్రామంలో ఇతర ప్రాంతాల్లో సాగుకు పనికిరాని అనేక ఎకరాలు ఉందని, అలాంటి భూమిని పవర్‌గ్రిడ్ కొరకు వినియోగించకుండ దొంగ రికార్డులను వారు సొంతంగా సర్వేలుచేసి ఎంపిక చేసుకున్న భూమి, సాగుకు పనికి వచ్చే భూమిని అక్రమించుకుంటామని, చట్టాలపరంగా భూమిని స్వాధీనం చేసుకుంటామని అధికారులు పలుమార్లు బెదిరించారన్నారు. భూమిని కోల్పోతే గ్రామంలోని ఇళ్లతో పాటు మిగిలిన ఉన్న కొంత భూమిని కూడ వదిలిపెట్టి బ్రతకవలసిన పరిసితి రైతులకు ఏర్పడుతుందన్నారు. భూమిని ప్రాణాలు పోయినా సరే వదిలిపెట్టే ప్రసక్తేలేదని రైతులు స్పష్టం చేస్తున్నారన్నారు. గ్రామప్రజలు,రైతులపై దయ ఉంచి బలవంతపు భూసేకరణను నిలుపుదల చేయాలని ఎపి రైతుసంఘం వారు కోరుతున్నారు.

## ఆశావర్కర్లు ఎమ్మార్వోకు వినతిపత్రం


**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఆశావర్కర్లు, కార్యకర్తల సమస్యలపై కొలిమిగుండ్ల మండల ఎఐటియుసి కార్యదర్శి వడ్డే మహేష్ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 19 సంవత స్రాల క్రితం ఎలాంటి విద్యార్హత, వయసుతో సంబంధం లేకుండా ఆశా వర్కర్లుగా నియమించి గ్రామాల్లో పట్టణాల్లో గర్భవతులకు, బాలింతలకు నవజాత శిశువులకు వైద్యసేవలు అందిస్తున్న ఆశాకార్యకర్తలకు వేతనాలు, పెంపు సెలవులు, ఉదో ్యగ భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్, కార్మికులుగా గుర్తింపు లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకుపోయి ప్రజలకు చేరవేయడంలో విశేష కృషిచేస్తు రోజు రోజు పనిభారంతో 2జీ సిమ్‌కార్డుల ఇబ్బందితో పనిచేయుచున్నారు. వీరికి కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్‌మెంట్ వయసు 62 ఎళ్ళకు పెంచడం, 180 వెటర్నరిటి సెలవులు, గ్రాడ్యుటి రూ.1.50 లక్షల ప్రకటించడం జరిగింది. జీవోలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆశాకార్యకర్తలకు సాధారణ సెలవులు, మెడికల్ సెలవులు, నాణ్యమైన యూనిఫాం, డిఎంహెచ్ఓ సంతకంతో గుర్తింపుకార్డులు, ఇప్పుడున్న యాప్‌లలో అప్‌లోడ్‌చేయడానికి 5జీ సిమ్‌కార్డులు, ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ఈసందర ్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బనగానపల్లె ఏఐటియుసి సెక్రెటరీ కుళాయి స్వామి, ఆటో యూనియన్ ప్రసిడెంట్ చంటి, ఆశా వర్కర్లు లక్ష్మీదేవి, ప్రమీల, రంగమ్మ పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా జాతీయ ఎన్‌ఎస్‌ఎస్ డే వేడుకలు

**కర్నూలు విద ్య, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః**



నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు బుధవారం జాతీయ ఎన్ఎస్ఎస్ డే వేడుకలు ఘనంగా నిర ్వహించారు. ఈసందర ్భంగా వివిధ సర్వీసెస్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఏ క్యాంపు నందు మొక్కలు నాటారు. ఈకార్యక్రమం మైపర్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్టిఫికెట్లను సాధించిన విదా ్యర్థులను కళాశాల డైరెక్టర్ ఆదిమూలపు సతీష్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం రాజ్‌కుమార్, భాస్కర్, ప్రశాంత్, హరి నాయక్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు


**ఆలూరు, సెప్టెంబరు24, ప్రభాతవార్త;**



మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణకు శాసనసభలో ఆమోదముద్ర వేయడం పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను ప్రదర్శించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ప్రధాన కార్యదరి ్శ ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ మాదిగల న్యాయమైన కోరికను నెరవేర్చాలని 30 ఏళ్లకు పైగా అనేక పోరాటాలు, ఆందోళన కార్యక్రమాలు చేశామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలకు కట్టుబడి ఆంధ్రలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికే దక్కిందన్నారు. జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉచ్చిరంగప్ప, గంగాధర్, మల్లి, గూళ్యం ఎంపీటీసీ మల్లికార్జున, పత్తికొండ డివిజనన్‌నాయకులు సుధాకర్, హాలహర్వి మండల నాయకులు బాలరాజు, చిప్పగిరి మండలాధ్యక్షులు జి.ఎస్.నెట్టికంటయ్యకు, రుషి, ఆలూరు గ్రామాధ్యక్షుడు మల్లి, కామినహాల్ గ్రామ అధ్యక్షుడు నల్లబోతుల హుసేన్, నగరడోణ గ్రామాధ్యక్షులు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## గోవర్ధనగిరి వైకాపా నాయకులు అనారోగ్యంతో మృతి

**వెల్దుర్తి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు జయరాముడు అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు.గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ కోలుకోలేక మరణించినట్లు ఆయన కుమారుడు గ్రామ సర్పంచ్ యల్లరాముడు తెలిపారు.ఈయన మరణవార్త విన్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి,రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులకు తమ ప్రగఢ సంతాపం తెలియజేశారు. జయరాముడు మరణం వైకాపా పార్టీకి తీరని లోటన్నారు.వెల్దుర్తి సొసైటీ మాజీ అధ్యక్షులు కంగాటి వంశీధర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి జయరాముడు మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.గ్రామానికి చెందిన పలువురు,వైకాపా నాయకులు,కార్యకర్తలు కుటుంబసభ్యులను ఓదార్చారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలను రక్షించుకోండి

**గూడూరు,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త ః**



ద్విచక్ర వాహనాలను నడిపే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని కె. నాగలాపురం గ్రామ ఎస్.ఐ శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కె.నాగలాపురం గ్రామంలో బుధవారం ఈ మార్గాన వెళ్లే వాహనచోదకులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ శరత్ కుమార్‌రెడ్డి మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. అంతే గాక వాహనాలల్లో ఇద్దరు మాత్రమే ప్రయాణించాలని,మద్యం సేవించడం,అతివేగంగా వాహనాలను నడపడం చేస్తే పోలీసు చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించక పోతే జరిమానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## భానకచర్లలో పైపులైన్‌కు భూమిపూజ

**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః**



పాములపాడు మండలం భానకచర్ల గ్రామంలో నూతన పైపులైన్‌కు పారిశ్రామికవేత్త అవుల వెంకట నారాయణరెడ్డి గ్రామ ఉప సర్పంచ్ నరసింహులు గౌడ్, పంచాయితీ కార్యదర్శి రంగారెడ్డి, విఆర్వో మద్దిలేటి, నాయకులు భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, వార్డు మెంబర్లు మల్లమ్మ, ఓబన్న గౌడ్, నాయకులు సుంకన్న, స్వామిదాసు,రత్నమయ్యలు భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా అవుకు వెంకట నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగుగంగ నుండి గ్రామంలోని ఓవర్‌హెడ్ ట్యాంకు వరకు నూతన పైపులైన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న పైపులైన్ పూర్తిగా లీకేజిలు, డ్యామేజీ కావడంతో గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా నూతన పైపులైన్ ద్వారా నీటిని అందించేలక్ష్యంతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎవరి భూములు టి.డి.పి నాయకులు ఆక్రమించుకోలేదు

**క్రిష్ణగిరి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**



ఎవరి భూములు టి.డి.పి నాయకులు ఆక్రమించుకోలేదని అవాస్తవాలు ప్రచారం చేయవద్దని కోయిలకొండ టి.డి.పి సర్పంచు లక్ష్మీ ఈశ్వరయ్యగౌడు, గ్రామనాయకులు రంగడు, శేఖర్‌గౌడు, టయోట తెలిపారు.తమ గ్రామంలో రామలింగేశ్వరస్వామికి 15ఎకరములమాన్యం భూమిఉన్నదని పేదల ఇండ్ల నిర్మాణంనకు,ఉన్నత పాఠశాల కొరకు ఎండోమెంట్‌నుంచి తీసుకొనగా ఇప్పుడు 2ఎకరముల భూమి మిగిలింది.దేవాలయంలో పూజరిగా పనిచేస్తున్న వారికి భూమిని ఇచ్చారన్నారు. ఈ భూమిలో గుట్టలు, కంపచెట్లు ఉండి నిరుపయోగంగా ఉన్నది.పూజరులకు జీవనభృతి కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఆగుట్టలను కంపనుతొలగించటం జరిగింది.దీనిపై వైసీపీ నాయకులు రాద్ధంతం చేస్తున్నారన్నారు. మానాయకుడు,మాపై అభాండాలు వేయడతగదన్నారు. వాస్తవాలు తెలుసు కొని మాట్లాడాలన్నారు. టి.డి.పి నాయకులు ఈడిగ శ్రీనివాసులు, కున్నూరురామకృష్ణ, ఆకులపాల గంగన్న పాల్గోన్నారు

## ఈనెల 29న మండల సర్వసభ్య సమావేశం


**మహానంది, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః**

ఈనెల 29న మహానంది మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడివో మహమ్మద్ దౌలా బుధవారం తెలిపారు. మండల అధ్యక్షురాలు బుడ్డా యశ్వస్విని అధ్యక్షతన జరిగే ఈసమావేశానికి అని ్నశాఖల అధికారులు తగిన సమాచారంతో హాజరుకావాలని కోరారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దస్తులు పంపిణి

**మహానంది, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః**

మహానంది గ్రామపంచాయితీ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా కొత్త దుస్తులను అందజేసినట్లు ఎంపీడిఓ మహమ్మద్ దౌలా తెలిపారు. బుధవారం మహానందిలోని సచివాలయంలో కార్మికులకు అందజేసినట్లు తెలిపారు. డిఎల్డిఓ శివారెడ్డి, ఈవోఆర్డీ నాగేంద్రుడు, పంచాయితీ సె క్రెటరీ భాస్కర్, వెల్ఫేర్ అధికారి లోకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రీదేవి అలంకరణలో.. వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**గడివేముల, సెప్టెంబరు24, ప్రభాతవార్త;**



గాయత్రీదేవిని దర్శిస్తే సకల మంత్రసిద్ధి ఫలితం లభిస్తుందని అమ్మవారిశాల అర్చకులు వసంతలక్ష్మి అన్నారు. మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో దసరా శరన్నవరాత్రుల కార్యక్రమాల్లో భాగంగా మూడోరోజు బుధవారం ఆశ్వయిజ శుద్ధ తదియ శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గాయత్రీదేవి కుంకుమార్చన, సుహాసిని పూజ, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ శ్రీశ్రీ గాయత్రీదేవి సకల మంత్రాలకు మూలమైన శక్తిగా వేదమాతగా ప్రసిద్ధి. గాయత్రీ అమ్మవారి ముఖంలో అగ్ని, శిరస్సులో బ్రహ్మదేవుడు, హృదయంలో శ్రీ మహావిష్ణువు కొలువై ఉంటారని పురాణాల్లో ఉందని, ఈ ఉపాసన చేసేవారిలో బుద్ధి, తేజస్సు వృద్ధి చెందుతుంది. గాయత్రి మంత్ర జపం, గాయత్రీదేవి అలంకారంలో ఉన్న అమ్మవారి దర్శనం నాలుగు వేదాలు పారాయణం చేసినంత ఫలితాన్నిస్తుందన్నారు. గాయత్రీదేవిని దర్శించుకుంటే సకల మంత్ర సిద్ధిఫలం పొందవచ్చన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదనగుప్తా, కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుర్గాదేవి విగ్రహానికి ప్రదీప్‌రెడ్డి విరాళం

**మంత్రాలయం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త;**



మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు విజయదశమి ఉత్సవాల్లో భాగంగా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాఘవేంద్రనగర్‌లోని ప్రధాన రహదారిపై కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని వైఎస్సార్సీపీ నేత వై.ప్రదీప్‌రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్యతో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆయనకు శ్రీ భవానీయూత్ సభ్యులు, వేద పండితులు తీర్థ ప్రసాదాలను అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. అదేవిధంగా తాయమ్మ అవ్వకు, శ్రీ మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. పూజారులు ఉప సర్పంచ్ హోటల్ పరమేష్, వీరేష్‌స్వామి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం దుర్గాదేవి విగ్రహం ఏర్పాటు చేసిన శ్రీ భవానీ యూత్ రూ.20 వేలు, తాయమ్మ ఆలయ పూజారులకు రూ.5 వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు గోరుకల్లు కృష్ణస్వామి, కురువ మల్లికార్జున, శివకుమార్, జనార్ధన్‌రెడ్డి, వీకేసీ రాఘవేంద్ర, వీరారెడ్డి, బాలరాజు, రామంజి, గాలెప్ప, మారెప్ప, వీరేష్, భీమ, సుంకన్న, రామాంజనేయులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం..

**ఆత్మకూరు, సెప్టెంబర్24,ప్రభాతవార్త:**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ఆరోగ్య పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విదంగా ముందుకు రావాలని ఆత్మకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిడెంట్ డాక్టర్ రాయుడు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో స్వస్త్‌నారి సశక్త్ పరివార్ అభియాన్ పథకాన్ని రోగులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను, వసతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్యాన్సర్ వ్యాది పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. తొలిదశలోనే క్యాన్సర్‌ను గుర్తించి చికిత్స తీసుకోవాలని సూచించారు. చాతి, నోటి, గర్భశాయం, క్యాన్సర్ ఇతర వ్యాదులకు సంబందించి మహిళలు అవగాహన కల్పించుకోవాలని తెలిపారు. క్షయవ్యాధి అనుమనితులకు ప్రవేట్‌లో రూ.3వేలు విలువైన పరీక్షలు నిర్వహించి ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా నిర్వహిస్తు నిర్ధారైన వారికి మందులు ఉచితంగా పంపిణి చేస్తామన్నారు. క్షయ వ్యాధి గ్రస్తులకు దాతలు ముందుకు వచ్చి ఫుడ్ కిట్లు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు మోమిన్ షభాన, వైద్యాధికారులు ప్రసన్నలక్ష్మి, కవిత, చీరంజివి, సౌకత్, ఇగ్బాల్, మస్తాన్, ఎస్టీఎల్ఎస్ రామచంద్రరావు, స్టాప్‌నర్సులు ల్యాబ్ టెక్నిషియన్, రేడియోగ్రాఫర్, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెరవలి రంగనాథస్వామి పాలకమండలి ప్రమాణ స్వీకారం

**– దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తాం – నూతన పాలకమండలి సభ్యులు, చైర్మన్**

**మద్దికెర, సెప్టెంబరు24, ప్రభాతవార్త;**



మండలంలోని పెరవలి రంగనాథస్వామి దేవస్థానంలో నూతన పాలకమండలి సభ్యులచే దేవదాయశాఖ పర్యవేక్షణ అధికారి వెంకటేశ్వర్లు ఆలయ ఈఓ వీరయ్య ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం బుధవారం చేపట్టారు. పాలకమండల సభ్యులు దేవస్థానం చైర్మన్‌గా పారా రవికుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పారా విశ్వనాథ్, సర్పంచ్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామన్నారు.

## సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

**– ఎంఈఓ శ్రీనివాసరెడ్డి**

**హాలహర్వి, సెప్టెంబరు24, ప్రభాతవార్త;**



దసరా సెలవు దినాల్లో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని విద్యాసంస్థలు సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఈనెల 23వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించిందన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి తరగతులు నిర్వహిస్తే ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేస్తామని హెచ్చరించారు. పాఠశాలలు తిరిగి అక్టోబర్ 3న పున: ప్రారంభమవుతాయన్నారు.

# నల్లమలలో పెద్దపులి సంరక్షణపై.. కట్టుదిట్టమైన భద్రత..!

: అటవీ డివిజన్‌లో పెద్దపులి అడవి సంపదపై ప్రత్యేక దృష్టి
: గ్రామీణ ప్రాంతప్రజలు రైతులు, అటవీశాఖ అధికారులకు సహకరించాలి
: అటవీ జంతువులతో నష్టపోయిన ప్రతిరైతుకు పరిహారం చెల్లిస్తాం
: డ్రోన్ కెమెరాల ద్వారా వేటగాళ్లు, స్మగ్లరుల ఆచూకి కోసం అన్వేషణ
: ఆత్మకూరు వన్యప్రాని డిప్యూటి డైరెక్టర్‌గా విఘ్నేష్ ఆప్పావో బాధ్యతలు



**ఆత్మకూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులి సంరక్షణపై కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ ఆప్పావో తెలిపారు. బుధవారం నూతనంగా డిప్యూటి డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ విలేకరులతో పలు విషయాలు ప్రత్యేకించి మాట్లాడారు.. 2020 సంవత్సరంలో ఆత్మకూరు వన్యప్రాని డివిజన్ పరిధిలో సబ్ డిఎఫ్ఓగా విధులు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. అక్కడి నుంచి మార్కాపురం డివిజన్‌లో డిఎఫ్ఓగా పదోన్నతి తీసుకోని 3 సంవత్సరాలుగా విధి నిర్వహణలో ఉన్నతాధికారిగా అటవీశాఖలో విధులు నిర్వహించాని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీలో భాగంగా మార్కాపురం నుంచి అనంతాపురం జిల్లాకు వెల్లడం జరిగిందని గుర్తు చేశారు. అక్కడి నుంచి మళ్లీ ఆత్మకూరు వన్యప్రాని విభాగంలో డిప్యూటి డైరెక్టర్‌గా విధులు నిర్వహించడం హర్శించదగ విషయమని గుర్తు చేశారు. డివిజన్ పరిధిలో అటవీశాఖలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. సిబ్బందిని ప్రక్షాళన చేసే విదంగా చొరవ తీసుకుంటామని వివరించారు. అడవికి సమీపంలోని గ్రామీణ ప్రాంతాల రైతులు తమ పంట పొలాలను కాపాడుకునే విదంగా వన్యప్రానులకు ఆటంకం కలిగించే విదంగా చేయకూడదని సూచించారు. ఒకవేళ రైతులకు అడవి జంతువుల ద్వారా నష్టం వస్తే ఆ సమస్యలను అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకోని పరిహారం చెల్లించే విదంగా చొరవ తీసుకుంటామని అన్నారు. శ్రీశైలం, ఆత్మకూరు, వెలుగోడు, నాగులూటి, బైర్లూటి, రేంజ్‌ల పరిధిలో వేటగాళ్లను, స్మగ్లరులపై ప్రత్యేక నిఘా ఉంచేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో ఒక టీమ్‌ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వేటగాళు, స్మగ్లర్లు చేస్తున్న కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో మరో టీమ్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు. అటవీ డివిజన్‌లో జరిగే నేరాలను అరకట్టి పెద్దపులి సంరక్షణ, పర్యావరణం కాపాడే విదంగా అటవీశాఖ అధికారులు విధి నిర్వహణలో ముందుకు వెళ్తామని ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ ఆప్పావో విలేకరులకు తెలియజేశారు.

# అవగాహనతో మత్తు పదార్థాలను అరికట్టాలి

: గంజాయి సాగు పై నిఘా పెట్టాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి
: విద్యా సంస్థలో నో డ్రగ్స్ పై అవగాహన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, రవాణా అరికట్టడానికి ప్రజలకు, విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన ఎన్కోర్డు సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో ఈగల్ టీంలను ఏర్పాటు చేసి, ప్రతిరోజూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు మార్గదర్శనం చేయాలని కోరారు. పంట పొలాల్లో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు కచ్చితంగా నిఘా పెట్టాలని ఆదేశించారు. ఆర్టీసీ ద్వారా జరిగే అనుమానాస్పద రవాణాపై కూడా పర్యవేక్షణ అవసరమని తెలిపారు. డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలోని డిఅడిక్షన్ సెంటర్‌కి సదుపాయాలు, టెస్టింగ్ కిట్లు అందజేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 250 పాఠశాలల్లో ఈగల్ టీంలు ఏర్పాటు చేశామని, ఇంకా మిగిలిన చోట్ల వెంటనే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించాలని, విద్యాసంస్థల్లో పెయింటింగ్‌లు, ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఇటీవల గంజాయి సాగును గుర్తించి కేసు నమోదు చేసిన వివరాలను తెలియజేశారు. సమావేశంలో జిల్లా అధికారులు, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పరిశ్రమల రాకతో.. జిల్లా అభివృద్ధి చెందబోతుంది..

: ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి :** కరువు, వలసలతో వెనుకబడిన కర్నూలు జిల్లా పరిశ్రమల రాకతో అభివృద్ధి చెందబోతుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన వస్త్రాలయ వస్త్రాల దుకాణాన్ని సినీ నటి నిధి అగర్వాల్ మరియు మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్ లతో కలిసి ఆయన ప్రారంభించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ లోని జొన్నగిరి వద్ద త్వరలోనే రూ.200 కోట్లతో బంగారు వెలికితీత పరిశ్రమ రాబోతుందని, వీటి తో పాటు ఓర్వకల్లు వద్ద ఏర్పాటయ్యే డ్రోన్ల తయారీ పరిశ్రమ, సెమీకండక్టర్ పరిశ్రమలతో జిల్లా వాసులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు..

# ఏపిఎస్పీసిఎల్ కు భూమి కేటాయింపుపై ప్రతిపాదనలు వెంటనే పంపండి



**నంద్యాల, సెప్టెంబరు 24, ప్రభాతవార్తప్రతినిది** అంధ్రప్రదేశ్ సోలార్‌పవర్ కార్పేరేషన్ ప్రవేటు లిమిటెడ్‌కు లీజ్ ప్రాతిపదికను భూముల కేటాయింపుకు సంబందించిన ప్రతిపాదనలు అలశ్యము చేయకుండా వెంటనే పంపించాలని జిల్లా కలెక్టరు అదికారులకు సూచించారు. బుదవారము విజయవాడలోని సిపిఎల్‌ఏ కార్యాలయం నుంచి సిపిఎల్‌ఏ విజయలక్ష్మిఅద్వర్యంలో సంబందిత జిల్లాకలెక్టరులు, జాయింట్ కలెక్టరుతో భూకేటాయింపులపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు అవీడియో కాన్ఫరెన్సును కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్సు హాలు నుండి కలెక్టరు జేసి డిఅర్ఓరామునాయక్, సెక్షన్ సూపడెంట్ నరసింహరావు తదితర అదికారులు వీక్షించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ అంధ్రప్రదేశ్ సోలీర్ పవర్ కార్పొరేషన్ ప్రవేటు లిమిటెడ్ సోలార్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో భూమి కేటాయింపు ప్రతిపాదనను సమర్పించడము జరిగిందన్నారు. ఈక్రమంలో నంద్యాల జిల్లాలోని గడివేముల మండలం గనిగ్రామ పరిదిలో లభ్యమయ్యే ప్రభుత్వభూమికని పరిశీలించాం సూమారు 604.99 ఎకరాల భూమిని లీజ్ బేసిస్‌పై కేటాయించేందుకు ప్రతిపాదన సిద్దం చేసి వెంటనే సిపిఎల్ కార్యాలయానికి పంపాలని సంబందిత అదికారులకు సూచించారు. అలాగే భూమి కేటాయింపులో ముందస్తుగా సర్వే నంబర్ల వారిగా హద్దులను స్పష్టంగా గుర్తించాలని కలెక్టరు అదేశించారు. ప్రభుత్వ భూములు ఎట్టి పరిస్థితులోను అక్రమణలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అమె అదికారులను అదేశించారు.

# లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆఫీస్ నందు లైబ్రరీ ప్రారంభించిన జిల్లా జడ్జి



**కర్నూలు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు అధ్యక్షులు, జి. కబర్ధి, కర్నూలు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మరియు కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి లు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆఫీస్ నందు నూతన లైబ్రరీ ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ తరఫున డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు గారు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆఫీసుకు లా బుక్స్ ను డొనేట్ చేశారు. వీటిని బుధవారం నాడు జిల్లా జడ్జి గారు మరియు సెక్రటరీ చేతుల మీదుగా ఆవిష్కరించడం అయినది. ఈ పుస్తకాలను డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శివరాం మరియు సులోచన గారికి జిల్లా జడ్జి గారి చేతుల మీదుగా అందించడం జరిగింది.

# పని ఒత్తిడి తట్టుకోలేక సచివాలయ మహిళా ఉద్యోగి.. ఆత్మహత్యాయత్నం

- పరామర్శించిన రెవెన్యూ అధికారి
- కలెక్టరు కార్యాలయం వద్ద సహచర ఉద్యోగుల ధర్నా



**నంద్యాల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి** రుద్రవరం మండలంలోని పేరూరు గ్రామంలో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగి సర్వేయర్ సరస్వతి బాయి పని ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం చేసుకోవడంతో బంధువులు, సహచర ఉద్యోగులు స్పందించి ఆమెను సకాలంలో ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందిస్తుండగా బుధవారం రాత్రి సహచర ఉద్యోగులు ఆత్మహత్యాయత్నానికి కారణం అధికారుల పని ఒత్తిడే అంటూ కలెక్టర్ కార్యాలయం వద్ద నంద్యాలలో ధర్నా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే. .. రుద్రవరం మండలంలోని పేరూరు సచివాలయంలో సర్వేయరుగా సరస్వతిబాయి అనే మహిళ గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్నది. అయితే ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమపథకాలు అభివృద్ధి కార్యక్రమాల్లో పని ఒత్తిడి తట్టుకోలేక ఆమె మంగళవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఆళ్లగడ్డలోని తన నివాసంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో కుటుంబసభ్యులు మేల్కొని ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం సాయంత్రం రెవెన్యూ అధికారి ఆమెను పరామర్శించారు. అయితే తన సహచర ఉద్యోగి ఆత్మహత్యకు కారణం కేవలం అధికారుల ఒత్తిడేనని సచివాలయ ఉద్యోగులు బుధవారం రాత్రి నంద్యాల కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అయితే సరస్వతీబాయి విధులు నిర్లక్ష్యం చేయడం వల్లే పలుమార్లు విధులు సక్రమంగా నిర్వహించాలని చెప్పినా పట్టించుకోలేదని కేవలం అధికారులను బెదిరించడానికి ఈ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని రెవెన్యూ అధికారులు అంటున్నారు.

# బన్ని ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి

– తహసీల్దార్ శోభాసువర్ణమ్మ, సీఐ రవిశంకర్‌రెడ్డి



**ఆలూరు, సెప్టెంబరు24, ప్రభాతవార్త;** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన దేవరగట్టు శ్రీ మాళమల్లేశ్వరస్వామి దసరా బన్ని ఉత్సవాలను అన్నివర్గాల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని తహసీల్దార్ శోభాసువర్ణమ్మ, సీఐ రవిశంకర్‌రెడ్డి సూచించారు. బుధవారం మంలంలోని అరికెర, అరికెరతండా గ్రామాల్లో అక్టోబర్ 2వ తేదీన బన్ని ఉత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరగట్టు బన్నీ ఉత్సవాల్లో కర్రల సమరం వద్దు అని, పండగను ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. బన్ని ఉత్సవాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొనరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ రమాదేవి, ఆర్ఐ బసవన్నగౌడ్, పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులు హులెప్ప, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స కోసం ఎదురుచూస్తున్న అంబులెన్సులు







**నంద్యాల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త** ప్రజల ప్రాణాలు కాపాడే అంబులెన్సులు మూలనపడి చికిత్స కోసం ఎదురుచూస్తున్నాయి. వేలాది మంది ప్రాణాలు కాపాడిన అంబులెన్సులు నేడు కనీస మర్మత్తులకు నోచుకోలేక మూలన పడి ఉన్నాయి. ప్రాణాలు కాపాడిన చక్రాలే అరిగిపోయి ప్రక్కన పెట్టడంతో జాకీలపై, రాళ్లపై దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రజలకు తప్పని అవస్థలు. . .అంబులెన్సులు అందుబాటులో లేక రోగులు ఆటోల్లో ఆసుపత్రులకు రావాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం వేలాదిమంది రోగులతో కిటకిటలాడే నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో ఏ క్షణాన రోగికి ఎలాంటి అత్యవసరం ఏర్పడుతుందో తెలియని పరిస్థితుల్లో 108 అంబులెన్సులు రోగికి ఆయువును అందించే విధంగా ఉపయోగపడుతున్న అంబులెన్సులు నేడు కనీసం టైర్లు లేక మరమ్మత్తులకు నోచుకోక నిలిచి పోయిన పరిస్థితి జిల్లాలో నెలకొంది. జిల్లా పరిధిలో 108అంబులెన్సులు 30దాకా ఉన్నాయి.వీటిలో పది అంబులెన్సులు మరమ్మత్తుల కోసం ఎదురు చూస్తున్నాయి. వీటిలో ప్రధానంగా నంద్యాల, మహానంది, కోవెలకుంట్ల, ఆత్మకూరు, పగిడాల, మిడుతూరు 108 అంబులెన్సులు మరమ్మత్తులకు నోచుకోక నిలిచిపోయిన పరిస్థితి ఏర్పడింది.

# దసరాకు ఊరు వెళ్లితే.. పోలీసులకు సమాచారం ఇవ్వండి

: సెలవులో బయటికి వెళ్లితే ఇంటి యాజమానులు జాగ్రత్తలు వహించండి
: నమ్మకమైన వ్యక్తులకే వాచ్‌మెన్, సెక్యూరిటి గార్డ్, సర్వెంట్‌గా నియమించుకోండి
: మీ ఇంటి పరిసరాలలో సీసీ కెమెరాలు నమోదు చేసుకునే విదంగా ముందుకు రావాలి
: ఆత్మకూరు అర్బన్ సిఐ రాము



**ఆత్మకూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** దసరా పండుగ పర్వదినాని పురష్కరించుకునేందుకు సెలవులకు వెళ్లే ప్రజలు పోలీసుల జాగ్రత్తలు తప్పని సరిగ్గా పాటించాలని ఆత్మకూరు అర్బన్ సిఐ రాము తెలిపారు. బుధవారం పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ ప్రవీన్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్ ఆదేశాలతో ప్రజలకు నేరాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. దసరా సెలవులను పురష్కరించుకోని తమ స్వగ్రామాలకు విహార యాత్రలకు తెరలి వెళ్తూండడంతో తమ ఇళ్ళలో చోరీలను నియంత్రన చేసేందుకు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చోరీల కట్టడికై ప్రజలు సహితం తమ ఇంట్లో తమ వంతు భాద్యత పోలీసులకు తెలపవలసిన విషయం ఉందని తెలిపారు. సెలవులో ఊరికి వెళ్లితే మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండి, సెక్యూరిటి ఆలరమ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తమ వివరాలను పోలీసులకు ఇస్తే ఆ ఇళ్ళపై నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. విలువైన బంగారు, వెండి ఆభరణాలు, డబ్బు, బ్యాంకు లాకర్లలో భద్రత పర్చుకోవాలి తప్ప పక్కింటి వారికి ఇచ్చి మోస పోవద్దని తెలిపారు. మీ వాహనాలను ఇంటి ఆవరణంలోనే పార్కింగ్ చేసుకోని ద్విచక్ర వాహనాలకు తప్పని సరిగ్గా చైన్స్‌తో తాళం వేసే విదంగా చొరవ తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మీ లోకేన్స్, ట్రావెల్స్ ప్లాన్స్ మీ వివరాలు మరోకరికి తెలియనివకుండా రహ్యాంగా ఉంచుకోవాలన్నారు. మీ ఇంట్లో స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను అమర్చుకోని ఆన్‌లైన్‌లో ఎప్పకటిప్పుడు మీ పోన్‌లో మీ ఇంటి పరిసరాలను ప్రత్యేకంగా చూసే సెక్యూరిటి సర్వే లైన్ సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఊరికి వెళ్తూన్నప్పుడు పక్కింటి పరిసరాలను గమనించి ఇంటికి తాళం వేసి చెప్పాలని అన్నారు. నమ్మకమైన వ్యక్తులను వాచ్‌మెన్, సెక్యూరిటి గార్డులను నియమించుకోవాలని తెలియజేశారు. ఊరు వెళ్లే టప్పుడు పోలీసులకు సమాచారం ఇచ్చే విదంగా ప్రజలు ముందుకు రావాలని కోరారు.

# చట్టప్రకారం చర్యలు

**రుద్రవరం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త** వన్యప్రాణులకు హానితలపెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని రుద్రవరం రేంజర్ ముర్తుజావలి హెచ్చరించారు. రుద్రవరం రేంజ్ కార్యాలయం నందు బుధవారం రుద్రవరం రేంజర్ ముర్తుజావలి ఆధ్వర్యంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ వన్యప్రాణుల వేట, ఉచ్చులు పెట్టుట, కరెంటు పెట్టుట వల్ల వన్యప్రాణులకు హాని తలపెడితే చర్యలు తప్పవన్నారు. అటవీ చట్టాల ప్రకారం చట్టపరంగా శిక్షించబడతారన్నారు. అటవీ, వన్యప్రాణసంరక్షణకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందికి రేంజర్ సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు ఎన్.శ్రీనివాసరెడ్డి, ఎస్.మక్తర్‌బాషు, టి. రామక్రిష్ణ, పి.మాబుఖాన్, ఎఫ్‌బిఓలు జేమ్స్‌పాల్, నరసింహారెడ్డి, నాగ ఉశేనయ్య, సురేంద్రగౌడ్, సుభాష్, మదనగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం వైఎస్ జగన్‌ను కలిసిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి




**వెల్దుర్తి, సెప్టెంబర్24, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని బుధవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశంలో పాలొ ్గనేం దుకు వెళ్లిన ఆమె సమావేశం అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు.పత్తికొండ నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులను ఆమె వివరించారు.వైకాపా నాయకులకు, కార్యకర్తలకు తాను వైకాపా పార్టీ అండగా ఉంటుందని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నట్లు ఆమె తెలిపారు.

# అనదికారిక విగ్రహాల తొలగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



**నంద్యాల, సెప్టెంబరు 24, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం స్థలాల్లో అనదికారిక విగ్రహాలనుతొలగించడానికి ప్రభుత్వ మార్గదర్శ కాలప్రకారము కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అదేశించారు. బుదవారము శాననమండలిలోల ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి బి.తిరుమలనాయుడు అలపాటారాజేంద్ర ప్రసాదులు అడిగిన ప్రశ్నలకు మంత్రి బిసి జనార్దనరెడ్డి సమాదానము ఇచ్చారు. ప్రభుత్వం స్థలాల్లో ఏర్పాటు చేసిన అనదికారిక విగ్రహాలను తొలగించడానికి అయా జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారము చర్యలు తీసుకోవాలని అదేశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోవివిద ప్రభుత్వం స్థలాల్లోమొత్తం 2524 అనికారిక విగ్రహాలు ఏర్పాటు చేయడమైనదిని చెప్పారు.ఇందులో జాతీయ రహదారులపై 38 రాష్ట్రరోడ్డలపై 1671విగ్రహాలు రాష్ట్రహైవేలపై 815 విగ్రహాలు ఉన్నాయని సమాదానము ఇచ్చారు.నాయకుల విగ్రమాల నియంత్రణను అమలు చేస్తూ 18:2:2013న జిఓయంయస్ నెంబరు 18ద్వారా ప్రభుత్వం కొన్ని నిర్దేశాలతో ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం స్థలాలలోని అనదికారిక విగ్రహాలను తొలగించడానికి మార్గదర్శకాలు ప్రకారము కలెకట్రర్లు చర్యలు తీసుకోవాలని అదేశించారు. పులివెందులోని కూడళ్ల సుందరీకరణకు ప్రణాళిక శాక రూ 3.50కోట్లు నిదులు మంజూరు చేసి పనులు చేపట్టడము జరిగింది.కడప పట్టణంలోని సర్కిళ్లను మున్సుపల్అండ్ పట్టనాబివృది శాఖ డియంయఫ్ నిదులు రూ 7.21కోట్లు మంజూరు చేసి అబివృద్ది చేయడమైనది సమాదానము ఇచ్చారు. 2019లో ఇచ్చిన జివో ప్రకారము ఇప్పటి వరకు ఉన్న విగ్రహాలను ఎటువంటి అనుమతి ఇవ్వలేదు. ఉన్న విగ్రహాలను తొలగించిదానిక కూడా అనుమతి ఇవ్వలేదు.కలెక్టర్లు మార్గదర్శకాల మేరకు నిర్ణయం తీసుకోవాలని అదేశించడము జరిగిందని చెప్పారు. ప్రభుత్వం స్థలాల్లో అనదికారిక విగ్రహాలకు సంబందించి సభ్యులు సూచన మేరకు పరిశీలించివాటిపై చర్యలు తీసకుంటామని సమాదానము చెప్పారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పి హెచ్ సి లు ప్రభుత్వ వైద్యులు సమ్మెకు సన్నద్ధం



**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ ఏ పి పి హెచ్ సి డి ఎ తరఫున ఈరోజు గౌరవ జిల్లా కలెక్టర్ గారికి మరియు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధి కారి వారికి సమ్మె పై అలానే మా డిమాండ్స్పెవినతిపత్రం ఇవ్వటంజరిగింది. మా ప్రధాన డిమాండ్లు: 1. ఇన్‌సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరించడం. 2. టైమ్‌బౌండ్ ప్రమోషన్లు అమలు చేయడం. 3. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50 ట్రైబల్ అలవెన్స్ మంజూరు. 4. నోషనల్ ఇన్‌క్రిమెంట్స్ మంజూరు. 5. చంద్రన్న సంచార చికిత్స ప్రోగ్రామ్ కింద వైద్యులకు ..5000 అలవెన్స్. 6. నేటివిటీ అర్బన్ ఎలిజిబిలిటీ సమస్యల పరిష్కారం.అదనంగా,తక్షణమే పరిష్క రించాల్సిన సమస్యలు: పి హెచ్ సి వైద్యులకు ఖచ్చితమైన పని గంటలు, స్థిరమైన వారాంతపు సెలవు ఇవ్వాలి. వైద్యుల జాబ్ చార్ట్ ఇవ్వాలి విషపూరితమైన పని వాతావరణాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. అనధికారిక వ్యక్తులు (ఉదా: నాన్ మెడికల్, శాఖ కు సంబంధం లేనివారు) పి హెచ్ సి లను విచ్చలవిడిగా ఇన్స్పెక్ట్ చేయకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి. తగినంత స్టాఫ్ నర్సులు లేకపోయినా పి హెచ్ సి లను మేము నడిపిస్తున్న కఠిన పరిస్థితులను ప్రభుత్వం గమనించాలి.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లు ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఇంతవరకు పరిష్కారం కాలేదు. దీంతో మేము నిరసనకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడింది అని తెలిపారు. కరోనా వంటి అత్యవసర పరిస్థితుల్లో కూడా మేము ప్రజాసేవలో వెనుకడుగు వేయలేదు. అయినప్పటికీ, మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మరుగునపరుస్తూనే ఉంది.అందువల్ల, ఇక మాకు మిగిలింది సమ్మె ద్వారానే మా గళం వినిపించడం. తక్షణమే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించకపోతే, ఈ గురువారం సమ్మె కార్యాచరణ ప్రకటించి నిరవధిక సమ్మె కు దిగుతాం అని తెలిపారు. వైద్య సేవల్లో అంతరాయం కలగడంపై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అవుతుంది. పాల్గొన్నవారు డాక్టర్ రఘురాం రెడ్డి ప్రెసిడెంట్ డాక్టర్ రేఖ వైస్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్ జనరల్ సెక్రెటరీ మిగతా మెంబర్స్ పాల్గొన్నారు

# విచారించే కొద్ది.. వెలుగుచూస్తున్న అక్రమాలు



**ఆలూరు రూరల్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :** ఆలరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నరసమ్మ ,సూపర్‌వైజర్ అంగన్‌వాడీ వర్కర్‌పై వచ్చిన ఆరో పణలు, కురవల్లి అంగన్‌వాడీ వర్కర్ భువనేశ్వరి ఇచ్చిన ఫిర్యాదులు, ఆరోపణలపై జిల్లా పిడి విజయ బుధవారం విచారణ చేపట్టారు. అంగన్‌వాడీ వర్కర్ భువనేశ్వరిని సిడిపిఓ నరసమ్మ నాలుగువేలు ఇవ్వాలని డిమాండు చేసిందని, ఇవ్వనందుకు వేధింపులకు గురిచేయడం వల్లే ఆసుపత్రి పాలు అయ్యాయని, అలాగే సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ వర్కరు ద్వారా ప్రాజెక్టు పరిధిలో కమీషన్లు, పర్సంజేజిలు వసూలు చేస్తున్నారని చేసిన ఆరోపణలపై ఆధారాలు చూపించాలని కోరారు. అలాగే జరిగిన సంఘటనపై సిడిపిఓను విచారించారు. విచారణలో బాధితురాలు కుటుంబసభ్యులు పిడిని కలిసి సిడిపిఓపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని కోరారు. జరిగిన సంఘటనపై ఇరువురితో పాటు సిబ్బందిని, ఆరోజు సెక్టార్ మీటింగ్‌లో ఉన్న కొందరని విచారించారు. నివేదికనను జిల్లా కలెక్టరుకు సమర్పిస్తామని పిడి విలేకరులకు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**హాలహర్వి, సెప్టెంబరు24, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్విలో రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హాలహర్వి గ్రామానికి చెందిన బింగి లక్ష్మి(60) బుధవారం మధ్యాహ్నం అల్లుడు మల్లికార్జునతో కలిసి మోటార్ సైకిల్‌పై ఆదోనికి బయలుదేరింది. హాలహర్వి గ్రామ సమీపంలో వంక వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి పడిపోయింది. మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తున్న బింగి లక్ష్మి రోడ్డుపై పడింది. తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మల్లికార్జునకు ప్రమాదంలో గాయాలు కావడంతోపాటు చేయి విరిగిపోయింది. మల్లికార్జున పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం బళ్లారిలోని ఓపీడీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మారుతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వర్షాలకు యాదవాడలో కూలిన మట్టిమిద్దె

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మండల పరిధిలోని యాదవాడ గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మంగళి నాగేంద్రమ్మ మట్టిమిద్దె కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఏవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. నిత్యావసర వస్తువులు, బట్టలు, ఫర్నిచర్ లాంటి ఇతర వస్తువులు మట్టికింద పూడిపోయి నష్టం జరిగింది. మిద్దెకూలడంలో కట్టుబట్టలతో బ్రతికి వచ్చామని బాధితులు వాపోయారు. నిరాశ్రయులమైన తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు నాగేంద్రమ్మ కోరారు. విషయం తెలుసుకున్న వీఆర్వో గుమ్మన్న, ఏఆర్వో జ్యోతిరత్నకుమారి అదేశాల మేరకు ఘటన స్థలాన్ని చేరుకొని కూలిన మట్టిమిద్దెను పరిశీలించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి తహశీల్దార్ కార్యాలయంలో నివేదిక అందజేశారు. నివేదికను కలెక్టర్‌కు పంపిస్తామని ప్రభుత్వం నుండి వచ్చే సహాయాన్ని ఎమ్మార్వో ద్వారా బాధితులకు అందజేస్తామని వీఆర్వో గుమ్మన్న తెలిపారు.